కళ్ళలో ఏం కాచిందుంచల్లారో, వాడికేమందు పెట్టారో ఆ పరమాత్మకు తెలియాలిసిందేగాని మనకు తెలియదు గదా!_ నాకు తెలీక అడుగుతున్నా. కన్నచచ్చిందాన్ని నేసింకా బతికే ఉంటినిగదా. తనతో బుట్టింది ఇంట్లోనే ఉందిగదా. మా ఇద్దరికీ కాబో లేదూనే ఒక్కరికన్నా పిల్లను చూపించుకుని మంచీచెడ్డా కనుక్కోమనరటన్నా?... పెళ్ళికూతురికిరవై యేళ్ళుట. పాతికేళ్ళే ఉన్నయ్యా, ముప్పయ్యా ఉన్నయ్యా! ఉన్నవయసెవరన్నా చెప్పుకుంటారా ఏం?

పెళ్ళి అయివుంటే ఆగుగుపిల్లల తల్లి కావలసిదన్నమాట. మా భాగ్యం విశేషంగా పన్నెండో పుట పిల్లను కన్నా? ఎన్నెమ్మ పొట్టనుబెట్టుకుందిగాని! ఇంకేంటి చూశా? నేను పెళ్ళికి రావటం వాడికిష్టంలా? పెళ్ళిప్పుడా అంటే ఎప్పుడైతే మీకేం పోనిస్తూ అన్నాడు. అదేమిట్రా అంటే, ఏదో ఏటైనరోజుచూసి తను ఒక్కడూ వెళ్ళి పెళ్ళి అయిందంటే అయిందనిపిస్తాట. లేకపోతే వాళ్ళను ఖర్చు యిపోతుందటమ్మోవ్. చూసావా, వాళ్ళంటే ఎంత తెపో. కట్నాలు, లాంఛనాలూ ఏమిట్రా అంటే దయ్యంపట్టినట్టు నవ్వాడు... ఇంతకూ వాడి పెళ్ళి ఎందుకు తలపెట్టాడో నాకుమట్టుకు తెలీదు? ఆ పిల్లలిద్దర్నీ నాకు కాకుండా చెయ్యాలని! తల్లి లేని పిల్లలుగదా అని వాళ్ళకు చచ్చి చెడి నానా చాకిరీ చేస్తుంటే పరాయివాడల్లే కళ్ళలో నిప్పులు పోసుకుంటాడు గద ! నాకు పిల్లల్ని పెంచటం చాతకాదుట! నేను పిల్లల్ని చెడగొడుతున్నానుట!... విన్నావుటమ్మా! తన్నే ఎవరు పెంచా

రాజ్యం మంచి తెగువవిగారి ఉండటం కనిపెట్టాడు దాసు. కాని ఆమెను అదుపులో ఉంచడం లేదు. తన సహాయం కోరకుండా రాజ్యం తన తల్లిని వంచుకు రావటమే అతనికి కావాలి.

ఆమె చిన్నమెత్తు పనికి తోడు రావటం లేదని, వెంకమ్మ కొడుక్కు ఫిర్యాదు చేసింది.

"రోజల్లా ఆ గదిలో కూచోవటంలో దాని ఉద్దేశ్యం ఏమిటని?" అన్నది తల్లి. "నేను వంటక్కననుకుంటున్నదా? ఏమిటీ రాణీవాసం? నాకర్థం కాకుండా ఉందే!"

దాసు భార్యకేసి చూశాడు.

"నేను చేసేపని ఏదన్నా వుంటే చెప్పరాదా? దీనికి పంచాయితీ లెందుకూ? నేను గదిలో ఊరికే కూచో లేదు. పిల్లవాడికి చొక్కాలు కుడుతున్నా. ఇందులో ఒకరు వంటలక్కేమిటీ? ఒకరు పనిమనిషేమిటి? నాకూ వంట చెయ్యటం చాతనవును. కావలిస్తే వంటంతా నేనే చేస్తా, వంటలక్కనా అని అనుకున్నాడా నే!" అన్నది రాజ్యం.

"ఇంటి మనిషి ఇంటిపనులు కనుక్కుని చెయ్యాలిగాని ఒకరు చెప్పేదేమిటి?" అన్నది అత్తగారు.

"నేను చేస్తున్నది నా సొంతపని కాదు" అన్నది రాజ్యం.

"ప్రతిదానికీ నాతో చాడీలు చెప్పకండి. నేను తీర్పులు చెప్పేవాణ్ణి కాను. ఏదన్నా తేలకపోతే మీరూ మీరూ తేల్చుకోండి" అన్నాడు దాసు.

